Title : **VALLEY OF WEEPING**
Preached by Dr. W euGENE SCOTT, Ph.D., Stanford University
At the Los Angeles University Cathedral
Copyright (C)2007, Pastor Melissa Scott - all rights reserved

శీర్షిక : - **వ్యాలి ఆఫ్ వీపింగ్ (బాకాలోయ)**
ప్రసంగీకులు : - డా.డబ్యూ యు జేన్ స్కాట్ పి.హెచ్ డి, స్టాన్‌ఫోర్డు యూనివర్శిటి
స్థలం : - లాస్ ఏంజల్స్ యూనివర్శిటి కెతిడ్రిల్
కాపిరైట్ (C) 2007, పాస్టరు మెలిస్సా స్కాట్ - సర్వహక్కులుమావి

# VALLEY OF WEEPING
# వ్యాలి ఆఫ్ వీపింగ్ (బాకాలోయ)

ఈ ప్రసంగం నేను ఈస్టర్ రోజు చేయవలసినది. ఈస్టర్ రోజు చేయవలసిన ప్రసంగాన్ని మా నాన్నగారు చనిపోయిన రోజున చేశాను. ఈస్టర్ మెసేజ్‌తో కలిపి నేను ప్రతి సంవత్సరం ఏడు ప్రసంగాలు చేస్తానని మీకు తెలుసు. నేను ప్రతి సంవత్సరం చేసే ఏడు ప్రసంగాలలో ఒకటైన ఈ ప్రసంగాన్ని ఇప్పుడు చేయాలను కొంటున్నాను. ఎందుకంటే ఈ మెసేజ్ నా కెంతో ప్రియమైనది. నా యవ్వన ప్రాయం నుండి ఇప్పటి వరకు నేను చేస్తున్న దేవుని సేవలో నా కెంతో మార్గదర్శకంగా వుండి, నన్ను అధ్యాత్మికంగ బలపరుస్తూ నడిపిస్తున్న ఒక దీపంలాంటిది.

84.వ. దావీదు కీర్తన ''నీ వలన బలము నొందు మనుష్యులు ధన్యులు''.

'ధన్యులు' అనే మాటను గమనించండి. హెబ్రు పదం 'ధన్యులు' అనే మాట ఒక స్థితి. నిత్యమైనది. ఒకసారి దీవించబడితే, దీవింప బడి వుండే స్థితి, అని తెలుపుతుంది.

నేను ఈ ప్రసంగం, ఈ వచనం గురించి 30 సంవత్సరాలకు పైగా బోధించాను. నేను మొదటి సారిగా బోధించినప్పటి కంటే భిన్నంగా మార్చి చెప్పటం నాకు కుదరదు. ఎన్ని సార్లు చెప్పినా దాని భావం, అర్థం ఒకే రీతిగా వుంటుంది. ప్రతి సంవత్సరం దీనిని బోధించాల్సిన అవసరం వున్నది. హెబ్రీ వాక్యం''యొహోవ వలన బలము నొందు మనుష్యులు ధన్యులు'' అని చెబుతుంది. ఈ ధన్యత కొంతకాలం వుండి మాయమయ్యేది కాదు. నిత్యం ఒకే రీతిగ వుండగలిగే ఆశర్వాదం. నేను ఇంకా అక్కడ వరకు వెళ్ళలేదు. కాని అటువంటి ధన్యత రావాలంటే ఏంచేయాలో తెలుసు. అందుకే ఈ ప్రసంగాన్ని చెబుతున్నాను. ఇది అందరికి దొరకనటు వంటి 'ధన్యత'యొహోవ వలన బలము నొందిన మనుష్యులు ధన్యులు' ఆశర్వాదం ఆకాశం నుండి వెదజల్లబడదు. దేవుని వలన బలము నొందిన వారికే ఆ ధన్యత సాధ్యం.

''నీ వలన బలము నొందు మనుష్యులు ధన్యులు యాత్రచేయు మార్గములు వారికి అతి ప్రియములు. వారు బాకాలోయలో బడి వెళ్ళుచు దానిని జలమయము చేయుదురు''.

6వ. వచనంలో గల 'వెళ్ళుచు' అనే మాటను చూస్తే, ధన్యత ఎక్కడకో వెళ్ళుచున్న వారికి వస్తుందనిపిస్తుంది. అంటే ఒకే దగ్గర వుండకుండా మారుతూ వుండాలని సూచిస్తున్నది. నేను ముసలి వాడను అవుతున్నాను. నాకు మార్పు ఇష్టం లేదు. నేను నా జీవితంలో ఎన్నో అనుభవాలు చవిచూశాను. ఇలాంటి విషయాలు గురించి దేవుడు నాకు బోధించటానికి ఏమిలేవు.

క్రైస్తవం అంటే ఒకే దగ్గర వుండిపోయేది కాదు. నేను సాధించాను, ఒక స్థాయికి వచ్చాను.మిగతా వారు నాస్థాయి చేరుకోలేక పోతున్నారని అనుకొనలేము. క్రైస్తవ్యం ఒక ప్రయాణం. గమ్యం కాదు. మన జీవితపు చివరి మజిలీ చేరుకొనేవరకు మన ప్రయాణం ఆగదు. అంటే క్రైస్తవ జీవితంలోనే మార్పు అనే ప్రక్రియ ఇమిడి వున్నది.

పాత నిబంధన గ్రంధములో దేవునికి నచ్చని జనాంగం గురించి చెబుతు "వారు మడ్డి మీద స్థిరనివాసం ఏర్పరచుకొన్నారు" అని అన్నాడు. స్థిరం అనే మాటకు 'మడ్డి' అనే పదం ఉపయోగించారు. ఈ 'మడ్డి' అనే పదం ద్రాక్షారసం తయారీలో ఉపయోగిస్తారు. ఆయన ఇంకా ఏమి చెబుతున్నాడంటే వారు ఒక పాత్రలో నుండి ఇంకొక పాత్రలోనికి పోయబడలేదు. 'మడ్డి' ఇంకా వారిలోనే వున్నది కనుక వారి నుండి అసహ్యకరమైన వాసన వస్తుంది. ద్రాక్షరసం తయారిలో ఒక పాత్రలోని ద్రాక్షారసం ఇంకొక పాత్రలోనికి వంచి అడుగున పేరుకొన్న మడ్డిని వదలి వేస్తారు.

మార్పు రావాలని ఎదురుచూడాలి. ఈ రోజు మనం పొందిన విజయం, సాతానును, మనల్ని ఎదుర్కొనేటట్లు ప్రేరేపిస్తుంది. నేను చేయవలసిన మంచి పనులు చేశాను. దేవుని దృష్టిలో నన్ను నేను నిరూపించుకొన్నాను. ఇక దేవుడు తన ఇంటికి నన్ను తీసుకొని వెళ్లటమె తరువాయి', అని అను కొంటున్నారా? క్రైస్తవ జీవితంలో అటువంటి అవకాశం లేదు. డా.టోజర్ గారు క్రైస్తవ్యం ఒక ప్రయాణం, గమ్యం కాదు' అని చెప్పారు.

ఈ ప్రపంచమే మన పేరిష్ గా చేసుకొనటానికి మనం (మన చర్చి) ఇప్పుడు క్రొత్త పద్ధతిలో పరిచర్యకు సన్నిద్ధం అవుతున్నాము. ప్రతిది క్రొత్తగా తెలుసుకొంటున్నాము. తర్ఫీదు అవుతున్నాము. నిజంగా మేము విశ్వాసంతో ఒకొక్క అడుగు ముందుకు వేసేటప్పుడు, ఈ లోకంలో మనం యాత్రికులమని గుర్తించాము. మనం ఒక ప్రయాణం లో వున్నాము. వాక్యంలో చెప్పబడిన ధన్యుడైన మనుష్యడు గుంపులో నుండి వేరు చేయబడిన, ఈ వ్యక్తి మీద స్థిరమైన ధన్యత వున్నది అది ఎక్కడికి పోదు. ఆయన ప్రయాణంలో వున్నాడు.- నిత్యం మారుతూ వెళ్లుతున్నాడు.

తరువాత వాక్యం ''వారు బాకాలోయలో పడి వెళ్లుచూ 'బాక' అనే మాటకు మీకు అర్థం తెలుసా? 'బాక' అంటే రోదించుట అని అర్థం, మన జీవితంలో నిరంతరం మార్పు ఉండటమే కాదు. మనం చేసే ప్రయాణంలో ధన్యుడైన వ్యక్తి కూడ బాకాలోయ గుండ ప్రయాణం చేయవలసి వున్నది. మనం ఒకొక్కసారి, మనం దేవుని చిత్త ప్రకారం జీవిస్తే 'బాకాలోయలో బడి వెళ్ళవలసిన అవసరం మనకి రాదు' అనే భ్రమలో వుంటాము. 'యెహోవా వలన బలము నొందిన వారు ధన్యులు. వారు బాకాలోయలో పడి వెళ్లుచు ' అని నా బైబిల్ లో వున్నది.

పోయిన ఆదివారం నేను యెషయాలోని మీలో యెహోవాకు భయపడి, ఆయన సేవకుని మాటలు వినువాడెవ్వడు? వెలుగు లేకయె చీకటిలో నడుచువాడెవ్వడు?'' గురించి బోధించాను. మీరు దుఃఖపులో (బాకాలోయ) వుంటే మీరు దేవుని విడిచి పెట్టేరని, లేకపోతే దేవుడే మిమ్మల్ని విడచి పెట్టేడనే భ్రమలో వుంటారు.నిర్గమ కాండంలో దేవుడు తన ప్రజలను అరణ్య మార్గంలో నడిపించిన విధానం గురించి తెలుసుకొన్నాము. ద్వి.కాం.లో ''వారిహృదయంలో ఏముందో తెలుసుకొనుటకు వారిని పరిక్షించుటకు'' అని వున్నది. ఇశ్రాయేలీయులకు ఎఱ్ఱ సముద్రం దగ్గర దేవుడు గెలుపు నను గ్రహించాడు. దేవుడే మొత్తం యుద్ధం జరిగించాడు. వారు చేయవలసినదల్లా నిలబడి వారికి విముక్తి కలగటం చూడటమె. 'మీరు వూరకయుండుడి'' అని మోషె వారితో చెప్పేడు.ఆయన ఎఱ్ఱ సముద్రం రెండు పాయలుగా చేసి శత్రువులను సంహరించాడు. నీళ్ళలో పడిన రాయి మునిగిపోయినట్లు ఫరోసేన నీళ్ళలో మునిగి పోవటం వారు చూశారు.దేవునికి హాస్యం కూడ తెలుసు, ముందు సైనికుల రధచక్రాలు వూడ బెరికి, పాయలుగా చేయబడిన సముద్రం కలిసి పోయేటట్లు చేశాడు. అప్పుడు రధాలు నీళ్ళలో పైకి, క్రిందకు ఎగురుతూ మునిగి పోయాయి.దేవుడు ఏం చేశాడో చూడండి. ఫరో సైనికులను రాయి వలె నీళ్ళలో ముంచి వేశాడు అని ఇశ్రాయేలీయులు ఆనందంతో నాట్యం చేశారు. దేవుడు వారిని 3 రోజులు షూరు అరణ్యంలో నడిపించాడు. వారు దప్పిగొని 'మారాకు' చేరుకొన్నారు. వారు దాహంతో నీళ్ళు త్రాగినప్పుడు అవి చేదుగా వున్నవి.చేదు నీరు త్రాగి వారు సణుకొన్నారు. అరణ్యంలో నుండి వారు ఒక మంచి ఆశీర్వదింప బడిన స్థలము ఏలీముకు చేరుకొన్నారు. అక్కడ పండ్రెండు నీటి బుగ్గలు, డెబ్బై ఈత చెట్లు వున్నవి. ఏలీము నుండి 'సీను'అరణ్యానికి వెళ్ళేరు. అక్కడ దేవుడు ఆకాశం నుండి మన్నాను ప్రతిదినం కురిపించి వారిని పోషించేశాడు.యెహోవాయె అనే పాఠం వారికి నేర్పించాడు. అక్కడ నుండి వారు సీనాయికి వెళ్ళేరు. అక్కడ వారు పాఠాలు నేర్చుకొన్నారు.

ఈ అరణ్యంలో గల స్థలాలలోనే ఇశ్రాయేలీయులు దేవుని మార్గాలు తెలుసుకొన్నారు. వారు ఆయన పోషింపగల శక్తిని తెలుసుకొన్నారు. ఎఱ్ఱసముద్రం ప్రక్కన దేవుని విజయ హస్తం చూసి సంతోషిస్తూ, అక్కడ ఏమినేర్చుకోలేదు. ఏలీము బావుల దగ్గర ఏమి నేర్చుకొలేదు. యెహోవా దేవుడు సీనాయి కొండమీద మాట్లాడేటప్పుడు వారు కొండ క్రింద బంగారు దూడను చేసికొని, దాని చుట్టుజేరి సంబరం చేసుకొన్నారు.

పరీక్షా సమయం ఎదురైనప్పుడే క్రైస్తవ్యానికి నిజమైన పరీక్ష.నిజమైన క్రైస్తవులు ఎవరో, కాని వారెవరో అప్పుడు తెలుస్తుంది. బాకాలోయలలో నుండి వెళ్ళినా సీను అరణ్యం నుండి వెళ్ళినా మనం రేఫీదీముకు చేరుకుంటాము.రేఫీదీమునగా విశ్రాంతి స్థలమని అర్థము. రెఫీదీములో ముళ్ళ పొదలు, దుమ్ముురాళ్ళు తప్ప ఏమిలేవు.

కనుక దేవుని మార్గాలు మన మార్గాలు కావని తెలుసుకొంటున్నాము.సాంప్రదాయ సిద్ధమైన క్రైస్తవ బోధకులు మనకు వెంటనే విజయం వస్తుందని మంచి జీవితం వుంటుందని చెబుతారు. కాని వాక్యం ప్రకారం చూస్తే దేవుని చేత బలము నొందిన వాడు బాకా లోయలలోనుండి (దుఃఖపులోయలలో) వెళ్ళవలసి వస్తుంది.

నేను ఈ మాటలు పోయిన సంవత్సరం నుండి గుర్తు తెచ్చుకొంటున్నాను. కష్టాలు (లోయలు) ఇది వరకటివలె కాకుండ భిన్నంగా వుంటున్నవి.18 సంవత్సరాలు నేను ప్రపంచంలో అనేక చోట్ల బోధించి నప్పుడు, నేను ఎటువంటి లోయల గుండా వెళ్ళేనో నాకు గుర్తు వున్నది. ఇప్పుడు ఎదుర్కొంటున్నాబాకా లోయలు చాల వేరుగా వున్నవి. ఒక్కొక్క సారి ఈ కెథడ్రిల్ లేకుండ వుంటే బాగుండని అనుకొంటాను.దేవుడు మమ్మల్ని ఆశీర్వదించి, మా శక్తిని మించి మన మినిస్ట్రీని అభివృద్ధి చేశాడు. ఈ పనిలో వుండే బరువు భారాలు, ఒత్తిడి దేవుడు ఈ సేవలో మాకు ఇచ్చిన వారి శక్తి సామార్ధ్యాలకు, నా శక్తి సామర్ధ్యాలకు మించి వుంటున్నవి.ఇవి వేరొక రకమైన బాకాలోయలు.

దేవుడు నాకు నేర్పించ వలసినది ఇంకా ఏమి లేదని మీకు ఇదివరకు చెప్పేను. నేను ఈ రోజు ఏమి ప్రసంగిస్తున్నానో నాకు తెలుసు.నేను ప్రతి సంవత్సరం దీనిని ఎందుకు నేర్చుకోవాలి అంతా సరిగ్గా వున్నది అని నీవు అనుకొనే సమయంలో అనుకొనని రీతిగా ఏదో అవాంతరం వచ్చి మొత్తం ముక్కలు చెక్కలు అయిపోతుంది. చాలా యుద్ధాలలో పాల్గొన్న ముసలి సైనికుడిలా నేను త్వరపడి పోరాటానికి లేవలేను.

నేను మొదట క్రైస్తవుడుగా జీవించటం మొదలు పెట్టినప్పుడు యుద్ధం చాల బాగుండేది. సైతాను ఇంత గట్టి వాడని నేనను కోలేదు.సైతాను పేరు నీ షూస్ అడుగున వ్రాసుకొని వాడిమీద నడవండి. అని పాటపాడుకొనే వాడిని. సైతాను చాల గట్టి వాడని నేను మీకు చెబుతున్నాను. దేవుని వాగ్దానాలన్ని నాకు తెలుసు. ప్రసంగీకులు ఎంతో ఉత్సాహంతో “సైతాను మీ కాళ్ళ క్రింద వున్నాడు. దేవుడు వానిని జయించాడు.‘మీలో వున్నవాడు, ఈ లోకంలో వున్న వాని కన్నా గొప్పవాడు’ అని చెబుతుంటారు. అది కరెక్టే అని నేను అన్నానో లేదో సైతాను కొట్టిన దెబ్బకు 75 అడుగుల దూరంలో వెళ్ళిపడ్డాను.నేను లేచి ఈ ఫైట్ ఇప్పుడే మొదలు అవుతుందను కొన్నాను.

ఇప్పుడు సైతానుని తప్పించుకోటానికి నేను ప్రయత్నిస్తున్నాను. నేను ఫైట్ చేసి అలసిపోయాను. అలసిపోయాను, బాకాలోయలు నాకు వద్దు అని దేవునికి పోయిన సంవత్సరం చెప్పేను. ‘నేను బాస్‌ని, లోయలు త్రోవలో భాగం’ అని అన్నాడు. ఈ సంవత్సరం మిమ్మల్ని ఆశ్చర్య పరచటం నా కిష్టంలేదు. పరిస్థితి ఇంకా అధ్వానం ఆవ్వొచ్చు. కాని మీకు ఒకటి చెప్పదలచుకొన్నాను.

నేను చివరగా ఫైట్ కి లేచానంటే నాతో పోట్లాడుట సామాన్యం కాదని సాతాను తెలుసుకొంటాడు. నేను రిటైర్ అవ్వాలని అనుకోవటం లేదు. నాకు సైతాను సామర్థ్యం మీద, వాడి దగ్గర వున్నా ఆయుధాల మీద చాల గౌరవం వున్నది. ప్రసంగికులు చెబుతున్నట్లు మనలో వున్నవాడు. ఈ ప్రపంచంలో వున్న వాని కంటె అదికుడు’. మనకు ప్రపంచంలోనే శక్తి వంతమైన మంచి రేడియో నెట్‌వర్క్ వున్నది.దానితో గాలి మీద శక్తి గల సైతాను సామ్రాజ్యం మీదకు దాడికి వస్తున్నామని సైతాను కదలుతాడు. నేను నా చర్చి కోసం, నా కోసం వాడితో పోరాడటానికి రెడీగా వుండాలి. మీరు కూడ మీరు ఎదుర్కొనబోయె ఏడ్పులోయలకు సిద్దంగా వుండండి. ఈ లోయలు యాత్రలో భాగమని అందరు గుర్తుపెట్టుకొనండి. లోయలు వున్నవని ప్రయాణం ఆపకూడదు.

రెండు విషయాలు ఈ ప్రసంగం చెప్పినప్పుడు నేను చెబుతుంటాను. ‘కారణం’ ముఖం కాదు. నీవు లోయలో ప్రవేశించినప్పుడు సాతాను ఎందుకు అని మనం అనుకొనెలా చేస్తుంది. నీవు తప్పు చేసి, నిన్ను నీవు ఆక్షేపించు కొంటుంటే సాతాను ఎంతో సంతోషపడతాడు. నీవు ఏమి తప్పు చేశావో నీకు తెలుసు. బాగ బాధపడు, అని సాతాను అంటాడు. అప్పుడు నీవు యేసునామమున పొమ్మని సాతానుని ఆజ్ఞాపించండి.

దేవుని వాక్యంలో చూచినట్లయితే 'కారణం' గురించి ఏమి చెప్పబడలేదు. ''దేవుని వలన బలము నొందిన మనుష్యులు ధన్యులు'' ఆ తరువాత వచనం ''వారు బాకాలోయలో బడి వెళ్ళుచు'' అని వున్నది. నీవు చేసిన తప్పులకు నిన్ను నీవు నిందించు కొంటున్నావా? వాటిని సిలువకు అప్పగించు. మన పాపాలను కప్పిపుచ్చటానికే గద ఆయన సిలువ మీద చనిపోయినది. వాని విషయమై నీవు దేవునితో యదార్థంగా వుండాలి. ఈ రోజు నీవు వున్నా లోయ నీ స్వయంకృత అపరాధం మూలన వచ్చినదయినా పరవాలేదు. ఈ రోజు నేను చెప్పదలచుకొన్నది. 'దేవుని వలన బలమునొంది,ధన్యులయిన వారె బాకాలోయలో బడి వెళ్ళుదురు''.'కారణం' ఏదైన అనవసరం' నిన్ను నీవు నిందించుకొనటం మాను. నీవు చరిత్రను తిరగ వ్రాయలేవుకద. దేవుని కృప యొక్క గొప్పతనం అది.ఆయనకు నిన్ను అప్పగించుకో.

నాకు ఇలా కావటం ఏమిటి? నేను దేవునికి నమ్మకంగా ఉన్నాను కదా, చెయ్యవలసినవి అన్ని బాగా చేశాను. కాని ఇట్లా అయిందేంటి అని అనుకొంటున్నారా? సాతాను నిన్ను నీవు నిందించుకోవటం, నీ మీద నీవు జాలిపడటం చూసి సంతోషపడ్తాడు. నిన్ను ఇన్ని కష్టాలు పెట్టే దేవుడ్ని నేనయితే సేవించను. నీ వెందుకు సేవించాలి? ఆయనే ఇలా జరిగేటట్లు చేశాడు. ఇందులో నీ తప్పు ఏమిలేదు అని చెబుతాడు. అప్పుడు 'సాతానును' నోరుమూసుకొనిపో అని చెప్పండి. మీరు తప్పు చేయక పోయినా, మీరు అమాయకులు అయినా బాకాలోయలు తప్పవు, అవి మన ప్రయాణంలో భాగం. మీ మీద మీరు జాలి బబా పడవద్దు.దిగులు పడవద్దు.బాధపడవద్దు. బాకాలోయలు యాత్రలో భాగం. నీతిమంతుల మీద అవినీతిమంతుల మీద వర్షమును కురిపించుచున్నాడు. కాని 'దేవుని వలన బలము నొందిన వారు బాకాలోయలో పడివెళ్ళుదురు' వారు ఎంత కాలం బాకాలోయలలో బడి వెళ్ళేరో వాక్యంలో చెప్పలేదు. మీరు ఎదుర్కొనబోయె బాకాలోయలు చిన్నవి అయినా కావచ్చు పెద్దవి అయినా కావచ్చు. మీరు ఒక్క గెంతులో దాటేంట చిన్నవి అవ్వొచ్చు. లేకపోతే వాటిని దాటుటకు చాల కాలం పట్టవచ్చు. వాక్యంలో బాకాలోయలో వెళ్ళేవారు చనిపోతామెమోనని అనుకోలేదు. వారు దేవుని వాగ్దానం నమ్మేరు. క్షేమంగా గమ్యం చేరగలమనే విశ్వాసం వారికి వున్నది. మీరు ప్రయాణించ వలసిన లోయ మీరు అనుకొంటున్నట్లు కష్టమయినదే. కాని దేవుని వలన బలమునొందిన మనుష్యలు ఆలోయ గుండ వెళ్ళగలుగుతారు'. ఈ రోజే నేను బాకాలోయలో నుండి బయట పడే రోజవ్వొచ్చు ఎప్పుడు అటువంటి దృక్పదం కలిగి ఉండండి. నేను నా జీవితం విశ్లేషించుకొంటే ఇప్పుడు నా పరిస్థితి చాల మెరుగు పడినట్లున్నది. ఇది వరకటి నా జీవితంలో ఒక పెద్దలోయ ఎగుడు దిగుడులతో వున్నట్లుండేది. నీవు నీ సంఘస్తులను ఆధ్యాత్మికంగా సరిగ్గా నడిపించలేక పోయావు ఇప్పుడు పరిస్థితి బాగా వుందని ఎట్లా చెప్పగలవు అని అనొచ్చు.

బాకాలోయలో బడి వెళ్ళు వారు ధన్యులు, అట్టివారు దానిని జలమయము జేయుదురు.,ఎప్పుడు భయంకరమైన లోయలు క్రైస్తవ సోదరులమని చెప్పుకొనే వారి వలన వస్తున్నవి. మనం ఈ నీటిబుగ్గలు న్న ప్రదేశానికి మనం 'నో' అని చెప్పలేదుకనుకనే చేరుకోగలిగేము.

మనం పరిస్థితులను చివరి జవాబుగా ఒప్పుకొము  ధన్యత పొందిన వారు 'ఏడ్పులోయలలో' చనిపోరు. ధన్యత పొందిన మనిషి ఆలోయలను దాటగలగటమే కాదు, వాటిని మార్చివేస్తాడు. వాటిని నీటిబుగ్గలు కల ప్రదేశంగా మార్చగలిగే అవకాశం కోసం చూస్తారు. నేను ఇదివరకు చాల ఎక్కువగా ప్రయాణాలు చేసే వాడిని, అనేక మైన స్థలాలలో సువార్త కూటములు పెట్టేవాడిని. అప్పుడు ఒక రాత్రిగాని, సాయంత్రం గాని స్థానిక పాస్టర్ గారిని తీసుకొని హాస్పటల్‌లో చివరి దశలో వున్నా పేషంట్స్‌ని దర్శించే వాడిని వారితో గడిపిన ఆ సమయం నా కెంతో ఆశిర్వాదకరమైన అనుభవాలు ఇచ్చింది. ఇతరులకు దుఃఖం కలిగించే ఆ ఏడ్పులోయలను నీవు మార్చు. అలా చేయుటవలన అలోయ ఇతరులకు ఇంకా ఎక్కువగా ఆశిర్వాదకరంగా మారుతుంది.

దేవుని వలన బలమునొందిన వారు దుఃఖపులోయలగుండా వెళ్ళినప్పటికి వాటిని ఏ విధంగా జలమయం చేస్తున్నారు? మొదటి వచనంలోకి వెళ్తే "నీవలన "అనే మాట కీలకమైనది. అతి ముఖ్యమైనది. యేసుప్రభు,వు 'మనం ఏడ్పులోయలలో గుండా వెళ్ళము' అని,చెప్పలేదు. ఈ లోకవున్నప్పుడు దుఃఖ బాధలు తప్పవని చెప్పేడు. మనం లోయలో వెళ్తున్నప్పుడు ఆయన మనలోనే వుంటానని అన్నాడు. మనల్ని విడువడు, ఎడబాయడు. ఆయనను విశ్వశించి మనచేయి ఆయన చేతిలో పెడితే మనల్ని ఎన్నడు విడువనని వాగ్దానం చేస్తున్నాడు. పోయిన ఆదివారం ప్రసంగం అదే నువ్వు వెలుగులో వున్నప్పుడు నేర్చుకొనినది దాని గురించి చీకట్లో సందేహ పడకూడదు. మీరు దేవుని చూడలేక పోవచ్చు. కాని ఆయన మిమ్మల్ని చూస్తున్నాడు. 'దేవుడు తాను ప్రేమించిన వానికి తర్ఫీదు ఇచ్చును " అని హెబ్రీ పత్రికలో వున్నది నిజమే.అనేక రకములైన శ్రమలు కలవని పేతురు అన్నాడు. దేవుడు మనం భరించే దానికంటే ఎక్కువ శ్రమలు ఇవ్వడు. శ్రమతో పాటు దానిలో నుండి బయట పడే మార్గం కూడ ఇస్తాడు . 'ఆయన వలన బలము పొందిన మనుష్యులు ధన్యులు".

దేవుడు ఏలియాను పిలచి కెరీతు నొద్ద దాగుమని చెప్పేడు. కాకుల ద్వార ఆహారమును అందజేశాడుకొంత కాలమునకు కెరీతు ఎండిపోయినట్లు మనం బైబిల్‌లో చూస్తున్నాము. ఏలియాకు పాఠం నేర్పించటానికి దేవుడు ఆ విధంగా చేశాడు. యఫ్.బి.మేయర్‌గారు, బహుమతులు ఇచ్చే వానిని నమ్మాలి కాని, ఆయన ఇచ్చే బహుమతిని కాదు,అని ఏలియా తెలుసు కొనేటట్లు దేవుడు చేశాడు,అని అన్నారు.

ద్రాక్షారసం ఒక పాత్రలో నుండి ఇంకొక పాత్ర లోనికి వంచి ఒక పాత్ర ఖాళీ చేసినట్లు, దేవుడు మనలను ఖాళీ చేయాలి. దేవుని విశ్వశించటానికే ఈ ఏడ్పులోయలు మన కొరకు చేయబడినవి. ఆయనే నా బలం, నేను దేవునితో వెళ్తున్నాను. ఈ లోయలు నన్ను ఏమి చేయలేవు.

"ఆయన వలన బలము నొందు మనుష్యులు ధన్యులు, యాత్రలు చేయు మార్గములు వారికి అతి ప్రియములు."

దేవుడు మనం లోయలలో నుండి వెళ్తున్నప్పుడు మన కోసం చూస్తున్నాడు. మనల్ని ఆ లోయలలో నుండి నడిపిస్తున్నాడు. మనం ఆయన మార్గాలు తెలుసుకోవాలని ఆశిస్తున్నాడు. 40 సంవత్సరాలు అరణ్యంలో నడిపించబడిన ఇశ్రాయేలీయులు ఆయన క్రియలను మాత్రమె తెలుసుకొన్నాడు. ఈ పదిహేను సంవత్సరాలలో మీలో ఎంతమంది దేవుని మార్గాలు తెలుసుకొన్నామని సాక్షం ఇవ్వగలరు. మీరు మొదలుపెట్టినప్పటికంటే, ఇప్పుడు ఆయన మీ దగ్గర నుండి ఎక్కువ ఆశిస్తున్నాడని ఎంతమంది తెలుసుకొన్నారు? అలాగైతే మీరు దేవుని మార్గాలు తెలుసుకొన్నారు. ఆయన కోసం ఎన్నో త్యాగాలు చేశామని సాక్షాలు చెప్పి ఆయనను ఒప్పించటం ఇది వరకంత సులభం కాదని మీలో ఎంతమంది తెలుసుకొన్నారు? మీరు ఆయన మార్గాలు తెలుసుకొంటున్నారు.రాటుతేలిన వీరులుగా వీరులుగా ఆయన మిమ్మల్ని తన ఇంటికి తీసుకొని వెళ్తాడు.

ఏ మనుష్యుడైతే దేవుని బలం తన యందు ఉన్నదని నమ్ముతాడో, ఆయన తనలో ఉన్నాడని నమ్ముతాడో, ఆయన మార్గాలు తెలుసుకొంటాడో, అటువంటి వాడు ఏడ్పులోయలలో (బాకాలోయలలో)పోవలసి నప్పుడు భయపడడు.

4.వ. వచనం దేవుడైనయెహోవా సూర్యుడును కేడెము నై యున్నాడు'. ఆయన మనకి బోధిస్తున్నది ఇదే.ఈ విశ్వంలో సూర్యుని పాత్ర ఏంటి?ప్రతి గ్రహం సూర్యుని చుట్టు తిరుగుతుంది.సూర్యుడు వాటి మార్గాలని శాస్తిస్తాడు. పూర్వం మనుష్యులు సూర్యుడు వారి చుట్టు తిరుగుతున్నాడని అనుకొనే వారు. సూర్యుడు శాసిస్తాడు.జీవాన్నిస్తాడు.వెలుగును, వేడిని ఇస్తాడు.సూర్యుడు లేకుండ నీవు ఎక్కువగా ఎదగలేవు.ఆశిర్వదింప బడిన వాడు దేవుడే సర్వస్వం అని తెలుసుకొంటాడు.

15 సంవత్సరముల క్రిందట ఈ చర్చికి వచ్చినప్పటి కంటె నేను ఇప్పుడు ఎక్కువగా దేవుని ఆధీనంలో వున్నానని నమ్ముతున్నాను.నేను లోయలలో నుండి వెళ్ళేటప్పుడు నా కవి అసలు ఇష్టం వుండేవి కావు. కాని ఈ జీవితంలో విజయాల కంటే నేను ఎదుర్కొన్నా ఏడ్పులోయలే నాకు ఎక్కువ నేర్పించినవి.నిజమైన క్రైస్తవ విశ్వాసి 'ఆనీతి సూర్యుని' ఆధీనంలో ఉండాలని, ఆయనె తన జీవితాన్ని శాసించాలని కోరుకొంటాడు.

'కేడెము' - దేవుడు ఆయన చిత్తములో లేనిది ఆయన ప్రణాళికలో లేనిది మనకు జరగనివ్వడు.సాతాను కూడ సైన్యముల కధిపతియగు యెహోవా అధికారం క్రింద వున్నాడు. దెయ్యాలు ఆయన ముందు వణికి పోతాయి. మీ జీవితంలో పోయిన సంవత్సరం జరిగినవి, ఇక ముందు జరగబోయేవి, మీరు ఎదుర్కొనబోయె ప్రతిలోయ 'కేడెము' అయిన దేవుడు మీకు పాఠం నేర్పించుటకు,ఆ సంఘటనలు జరిగేటట్లు చేస్తున్నాడు. నీవు దేవుని కక్ష్యలో వున్నావని నమ్మినప్పుడు బాకాలోయలు (ఏడ్పులోయలు) ఎదుర్కొనే సామర్ధ్యం నీకు ఎక్కువ అవుతుంది.నీవు సమర్ధవంతంగా ఎదుర్కొనలేని దానిని ఆయనే కేడెముగా వుండి నీ దగ్గరకు రానివ్వడు.

'యెహోవా కృపయు, మహిమను అనుగ్రహించును'. నిజమే మన జీవితంలో లోయలు వస్తవి, అదే విధంగా విస్తారమైన కృపకూడ దేవుని దగ్గరనుండి వస్తుంది. దేవుడు కృపను, ఘనతను అనుగ్రహిస్తాడు. ప్రయాణంలో ఏడ్పులోయలు వున్నవి, కాని మార్గం అంతా ఆ విధంగా లేదు. నీవు ఆ దారిలో గుండ వెళ్తే దేవుడు మహిమను, కృపను అనుగ్రహిస్తాడు. ఆయన మనల్ని ఆశిర్వదిస్తాడు, మనకి గౌరవం కలుగ జేస్తాడు.

8వ వచనం ''సైన్యములకు అధిపతియను యెహోవా'' ఆ పేరుకి అర్ధం మీకు తెలుసు. నేను

పోయిన ఆదివారం దేవుని నామములు గురించి బోధించాను. సమస్తం ఆయన ఆధీనములో వున్నవని ఈ పేరు తెలయజేస్తుంది. నేను ముందే చెప్పేను. భూతాలు దయ్యాలు ఆయన అధికారం క్రింద వున్నవని బైబిల్‌లో ఎన్నో సందర్భాలు మనకి వున్నవి. దెబోరా, బారాకుల యుద్ధంలో నక్షత్రములు ఆకాశమునుండి యుద్ధము చేసెను. దేవుడు ఫరో సైన్యాన్ని ఎఱ్ఱసముద్రం మ్రింగివేసింది. ఆయన సైన్యములకు అధిపతి, ఈ సృష్టి మొత్తం ఆయన ఆధీనంలో వున్నది.దేవదూతలు, దయ్యాలు, శాస్త్రీయ పరిజ్ఞానానికి అందని సమస్త శక్తులు ఆయన ఆధీనంలో  వున్నవి. నిజ దేవునిని ఎరుగని దేశాలు కూడ ఆయన అధికారంలోనే వున్నవి. అయన సమయం వచ్చినప్పుడు వాటి మీద పని మొదలు పెట్టేడు.

'సైన్యములకు అధిపతి యగు యోహోవా " అనే పేరుకి గల అర్ధ ఇదే.మనకు ఎలాంటి సమస్యలు ఎదుదైనప్పటికి దాన్ని పరిష్కరించుటకు ఆయన సమర్ధుడు". "సైన్యములకు అధిపతివగు దేవా, నా ప్రార్ధనాలకించుము, యాకోబు దేవా చెవి యొగ్గుము - సెలా" ఈ 84.వదావీదు కీర్తన వ్రాయబడిన సమయానికి యాకోబు మరణించాడు. యాకోబు ఒక రాత్రంతా దూతతో పోరాడేడు. మడిమ పట్టుకొను  వాడు అను పేరుగల యాకోబు స్వార్ధంతో, అన్ని తనకే కావాలను కొనటం, కుట్రపన్నటం వంటివి చేశాడు. ఇటువంటి స్వార్ధపరుడైన యాకోబు  పేరు దేవుడు ఇశ్రాయేలుగా పేరు మార్చాడు. కీర్తన కారుడుని ద్వారా ఈ వచనంలో దేవుడు, బాకాలోయలలో తడబడే వారు.ఆయన యందు నమ్మిక వుంచాలని చెబుతున్నాడు. ఆయన మీద విశ్వాసం వుంచితిని, ఆయన మార్గాలు తెలుసు కోవాలని మనం ప్రతి సంవత్సరం క్రొత్తగా గుర్తుతెచ్చుకోవాలి.మనకి సమస్యలు వచ్చినప్పుడు, నాయనా, ఈ సమస్య ఎదుర్కొనటానికి నీ శక్తినివ్వు అని అడిగినప్పుడు, ఆయన మనకు  సహాయం చేస్తాడు.

మనం ఆర్ధిక సంబంధమైన ఇబ్బందుల గురించి గాని, అనారోగ్యం గురించి గాని, మన కుమార్తెల గురించి గాని మన కుమారుల గురించి గాని, గల్ఫ్‌లో వున్నా మన ప్రియమైన వారి గురించి గాని దేవునికి మొర పెట్టేటప్పుడు, సైన్యములకు అధిపతియగుదేవా నా ప్రార్ధన ఆలకించుము అని మొరపెడుతున్నాము గాని ఓ ఇశ్రాయేలు దేవా అని అనటం లేదు. యాకోబు అప్పటికే దేవుడు నన్ను నడిపించిన సంవత్సరాలు గుర్తుతెచ్చుకొంటున్నాను. ఆయనకు నా హృదయం తెలుసు, నేను నిలుచుట, కూర్చుండుట తెలుసు, అందరి కంటె ఆయన నన్ను అధికంగా ఎరిగిన వాడు, పరిస్థితులు తల్లక్రిందులైనప్పుడు, ఆయన చిత్తంకోసం ఎదురు చూస్తానని, అందరికంటె ఆయన్ని సంతోషపెట్టటానికి ప్రయత్నిస్తానని ఆయనకు తెలుసు. ఆయన నా మార్గాలు తెలుసుకున్నాడు. నేను ఆయన మార్గాలు తెలుసుకొన్నాను. ఈ ఈస్టర్ ఆదివారం - మనం సేవించే ఆ పునరుద్ధాన రక్షకుడు,

సైన్యములకధిపతియగు యెహోవాను, తమ జీవితాలు పాలించమని ఎవరు అడుగుతారో, ఆయన చిత్తం, ఆయన మార్గం ఎవరు అడుగుతారో, ఎవరు బాకాలోయలలో నుండి ఆయన వైపు చేతులు చాస్తారో, వారిని ఎప్పుడు విడచిపెట్టడు. మన బలం ఆయనే. ఆయన మనతో వున్నాడు.

ఆయన సైన్యముల కధిపతియగు యెహోవా, మరియు యాకోబు దేవుడు  కూడ. తండ్రి ఇంకా జిగటమంటి వలె ఉన్నా తన చిన్న బిడ్డను తీర్చిదిద్దటానికి బిడ్డ చేయి అందుకొనునట్లు, మన చేయి అందుకొంటున్నాడు. అటువంటి వారికోసం మన తండ్రి చూస్తున్నాడు. అతని స్వభావం, పేరు మార్చుకొన్నాడు. అతను ఇశ్రాయేలుగా చనిపోయాడు. యాకోబుగా కాదు. 'సైన్యముల కధిపతియగు యెహోవా నా ప్రార్ధనకు చెవి యొగ్గుము' అంటున్నాము. యాకోబు మోసగాడు.స్వార్ధపరుడు.స్వార్ధంతో ఏశావు కాలు పట్టుకొని తల్లి గర్భం నుండి వచ్చాడు.

దేవుడు మనకు ఏమి చెబుతున్నాడంటె, మీరు బాకాలోయలు( ఏడ్పులోయలు) ఎదుర్కొన్నారా?మీకు సహాయం కావాలా! సైన్యములకధిపతియగు యెహోవా వున్నాడు. ఎవరైనా సహాయానికి అర్హులే. ఎందుకంటె సైన్యములకధిపతియగు యెహోవా, యాకోబు దేవుడు కూడ దేవుడు ఏర్పరచు కొన్నా వారందరు యెషయా వలె ఏ పాపం లేని వారయితే. నా లాటి వారు వదిలివేయబడతారు. కాని సైన్యముల కధిపతియగుయెహోవా యాకోబు దేవుడుకూడ - పాపం చేస్తు, పడుతూ, స్వార్ధంతో వున్నా యాకోబు తను ఏడ్పులోయలలో వెళ్తు దేవుని వైపు తిరిగి, ఆయన బలం కోసం ప్రార్ధించాడు.  ఆయన చేత బలపర్చబడ్డాడు.

మన ప్రార్ధనలను ఆలకించే సైన్యముల  కధిపతియగు యెహోవా యాకోబు దేవుడు. ఆయన మీ ప్రార్ధనలను ఆలకించాలంటే మీరు 'పోప్' కానవసరం లేదు. మీరు ఎవరైనా, ఎటువంటి పరిస్థితులలో వున్నా - సైన్యములకధిపతియగు యెహోవా మీ సమస్యలను పరిష్కరింపగలడు. ఆయన యాకోబు దేవుడు గనుక, ఆయన వంగి, మీ చేయి అందుకొని, మీ సమస్యల బాకాలోయలలో నుండి మిమ్మల్ని బయటకు తీసుకొని వస్తాడు.

కాపీరైట్ (C) 2007, పాస్టరు మెలిస్సా స్కాట్ - సర్వహక్కులు మావి.